www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -179 మంగళవారం 30 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545



# స్థానిక నగారా

## రెండు విడతల్లో నిర్వహణ

- మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- ఆ తర్వాత మూడు విడతల్లో సర్పంచి ఎన్నికలు
- అక్టోబర్ 9 నుంచి తొలివిడత నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ ఎనిమిదో తేదీతో ముగియనున్న ఎన్నికల ప్రక్రియ
- తెలంగాణలో రూరల్ ఓటర్ల సంఖ్య 1,67,03,168
- రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్






**హైదరాబాద్సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. తొలుత రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదిని ప్రకటించారు. ఆ తర్వాత వెంటనే మూడు దశల్లో సర్పంచి ఎన్నికలు నిర్వహి స్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...



2లో.

## దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!

- పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు
- తెలుగు చిత్ర పరిశ్రమకు సుమారు రూ. 3,700 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా
- దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ కేంద్రంగా జరుగుతున్న పైరసీ కార్యకలాపాలు
- పాప్‌కార్న్ డబ్బాలు, జేబుల్లో కెమెరాలు పెట్టి రికార్డింగ్
- శాటిలైట్ కంటెంట్‌ను సైతం హ్యాక్ చేస్తున్న ముఠా
- సహా ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం

కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్



## బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

హర్షం వ్యక్తం చేసిన మంత్రులు

వేడుకకు హాజరైన అందాల ముద్దుగుమ్మలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నందుకు మంత్రులు సీతక్క,జూపల్లి కృష్ణారావులు హర్షం వ్యక్తం చేశారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ మిగతాది 2లో...



## ఫిల్మ్ ఇండస్ట్రీకి ట్రంప్ షాక్

- సినిమాలపై 100శాతం సుంకాలు
- భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం
- మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ



## నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద ప్రవాహం

**నిజామాబాద్, సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులైన సింగూరు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్, నాగార్జునసాగర్‌లకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రవాహంతో జలాశయాలు నిండుకుండలా మారాయి. మిగతాది 2లో...



## కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు

- విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు
- సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర
- పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు
- ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు

**విజయవాడ సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో మిగతా 2లో.



## వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళదాం : సీఎం చంద్రబాబు

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...



- ఇంటింటికీ జీఎస్టీ 2.0 ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ
- అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలతో ప్రచారం
- 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో అవగాహన సదస్సులు
- కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రంగాల వారీగా వినూత్న రీతిలో ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళికలు

**విజయవాడ సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.
దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు. మిగతా 2లో.

# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...

(మొదటి పేజీ తరువాయి)

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు**

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు**

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

ందు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. యి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఇలా తెలంగాణ పూల సింగిడి.. ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మరో అరుదైన ఘనత దక్కించుకుంది. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకుని సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ స్టేడియంలో 63 అడుగులు ఎత్తు, 11 అడుగుల వెడల్పు, 7 టన్నుల బరువుతో భారీ బతుకమ్మను ఏర్పాటు చేశారు. ఆకాశాన్నంటే ఈ 63 అడుగుల మెగా బతుకమ్మ 'అతిపెద్ద బతుకమ్మ'గా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. దీంతో పాటు బతుకమ్మ మరో ఘనత దక్కించుకుంది. ఈ 63 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు ఒకేసారి ఆడిపాడారు. దీంతో ఒకేసారి ఎక్కువ మంది మహిళలు ఆడిపాడిన తెలంగాణ జానపద నృత్యంగా బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ నమోదు చేసింది. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు స్వయంగా పరిశీలించి ఈ మేరకు ప్రకటన చేశారు. తెలంగాణ పూల సింగిడి బతుకమ్మ 2 గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం పట్ల మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ..బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటామని అన్నారు.బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలు అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని మహిళలు నిరూపించారన్నారు. ఏ రంగంలోనైనా ముందుడుగు వేస్తామని అన్నారు. ఇంతగొప్ప కార్యక్రమం చేసిన సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మకు ప్రతిష్టాత్మక గిన్నిస్ రికార్డ్ కోసం రెండు నెలలుగా కృషి చేసి కార్యక్రమం విజయవంతం చేసిన అందిరికి ఈ సందర్భంగా సీతక్క అభినందలు తెలియజేశారు. సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ వేడుకలకు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు హాజరై.. స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. థాయ్‌లాండ్‌కు చెందిన మిస్ వరల్డ్ ఒపాల్ సుచత

చువాంగ్ పాల్గొని బతుకమ్మను వేడుకలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్కతో కలిసి అందాల భామలు బతుకమ్మ ఆడారు. ఈ మేరకు మిస్ వరల్డ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కల్చర్ అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపింది. కాగా, తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి.. చరిత్ర సృష్టించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను ప్రభుత్వం చేపట్టింది. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకుంది.

# మోగిన స్థానిక నగారా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్థానిక ఎన్నికల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. సోమవారం నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి తొలి విడత ఎన్నికల ప్రక్రియ అక్టోబర్ తొమ్మిదో తేదీన ప్రారంభమై నవంబర్ 11వ తేదీన ముగుస్తుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 13.10.25న ప్రారంభమై 11.11.25న పూర్తవు తుందని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. తొలివిడత ఎన్నికల ప్రక్రియ 17.10.25న ప్రారంభమై 31.10.25న పూర్తవుతుందనీ, రెండో విడత ఎన్నికల ప్రక్రియ 21.10.25న మొదలై 04.11.25న పూర్తవుతుందనీ, మూడో విడత ప్రక్రియ 25.10.25న ప్రారంభమై 08.11.25న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జీపీ ఎన్నికలకు 15,522 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి 15,302 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒక్కో దశ ఎన్నికల ప్రక్రియ 15 రోజుల్లో ముగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లాల ఎన్నికల అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన డేటా తమకు అందజేశారని తెలిపారు. దానికి సంబంధించిన గెజిట్‌లు కూడా విడుదల చేశారని చెప్పారు. ఈసీఐ నుంచి ఎలక్ట్రోరల్ జాబితాను తెప్పించుకుని పంచాయతీలు, ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాను ఈ నెల పదో తేదీ నాటికి ఫైనల్ చేశామని తెలిపారు. జులై 15 వరకు సవరించిన ఓటర్ల జాబితా డేటా ఆధారంగా మండలాల వారీగా ఎంపీడీఓలు, డీపీఓల ద్వారా ముసా యిదా డ్రాఫ్టులు విడుదల చేశారని తెలిపారు. వర్షాల సమయంలోనూ ఓటర్ల జాబితా రూపొందిం చేందుకు ఎన్నికల అధికారులు కష్టపడ్డారని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు, పోటీచేసే అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సహకరించాలనీ, ఎన్నికల సమాచారాన్ని ఎప్పటిక ప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

**బ్యాలెట్ పద్ధతిలోనే**

బ్యాలెట్ పద్ధతిలోనే స్థానిక ఎన్నిలను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించనున్నది. ఒకేసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచి ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో అవసరాల రీత్యా బ్యాలెట్ బాక్సులను గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా తెప్పిస్తున్నది.

తొలి విడతలో 1998 పంచాయతీలకు, రెండో విడతలో 5414 పంచాయతీలకు, మూడో విడతలో 5321 పంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచి, వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణకు ప్రతి విడతలోనూ రెండు రోజుల సమయాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కేటాయించింది. ఆ రెండు రోజుల పాటు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్లు తిరస్కరణకు గురి అయితే అప్పీల్ చేయడానికి ఒకరోజు, పరిష్కరించడానికి ఒకరోజు సమయాన్ని ఎన్నికల సంఘం వెచ్చించనున్నది. ప్రతి విడతలోనూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుంది. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అదే రోజు ఫలితాన్ని డిక్లేర్ చేస్తారు. ఒకవేళ అనివార్య పరిస్థితుల్లో ఫలితం తేలకుంటే మరుసటిరోజు ప్రకటిస్తారు.

# ఫిల్మ్ ఇండిస్ట్రీకి ట్రంప్ షాక్

**సినిమాలపై 100శాతం సుంకాలు**

**భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం**

**మోడీ జోక్యం చేసుకోవాలంటున్న సినీ పరిశ్రమ**

వాషింగ్టన్: **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు, ఫార్మాపై 100 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. దాంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్టు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్టు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి.. ఓ శిశువు నుంచి మిఠాయిని తొలగించినట్టుగా ఇతరదేశాలు దొంగిలించాయని ఆయన ఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను



అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్టు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా ట్రంప్ భావిస్తూ ట్రంప్ ఇలాంటి ప్రకటన చేశారు.

# కనకదుర్గమ్మకు సీఎం చంద్రబాబుపట్టువస్త్రాలు





(మొదటి పేజీ తరువాయి)

పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది.

# దేశంలోనే అతిపెద్ద పైరసీ ముఠా గుట్టు రట్టు!

## పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు

హైదరాబాద్ **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**

తెలుగు చిత్ర పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా సినీ రంగాన్ని దశాబ్దాలుగా పట్టి పీడిస్తున్న పైరసీ భూతంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. దేశంలోనే అతిపెద్దదిగా భావిస్తున్న అంతర్జాతీయ పైరసీ ముఠా గుట్టును రట్టు చేసి, ఆరుగురు కీలక సభ్యులను అరెస్టు చేశారు. ఈ ముఠా కార్యకలాపాల వల్ల కేవలం తెలుగు ఇండస్ట్రీకే సుమారు రూ. 3,700 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. ఈ ముఠా అత్యంత పకడ్బందీగా, ఆధునిక టెక్నాలజీని వాడుతూ పైరసీకి పాల్పడినట్లు విచారణలో తేలింది. థియేటర్లలోకి వెళ్లే ఏజెంట్లు పాప్‌కార్న్ డబ్బాలు, చొక్కా జేబులు, కూల్ డ్రింక్ టిన్లలో హై-ఎండ్ కెమెరాలు పెట్టి సినిమాలను చిత్రీకరించేవారు. రికార్డింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ స్క్రీన్ లైట్ కూడా ఆఫ్ అయ్యేలా ప్రత్యేక యాప్‌లను ఉపయోగించడంతో ఎవరికీ అనుమానం వచ్చేది కాదని పోలీసులు తెలిపారు. కొన్నిసార్లు థియేటర్లకు శాటిలైట్ ద్వారా పంపే కంటెంట్ ఐడీ, పాస్‌వర్డ్‌లను కూడా హ్యాక్ చేసి నేరుగా ఒరిజినల్ ప్రింట్లను దొంగిలించినట్లు సీపీ వివరించారు. ఇటీవల 'చసింగిల్' అనే సినిమా పైరసీకి గురైనట్లు అందిన ఫిర్యాదుతో ఈ కేసు దర్యాప్తు మొదలైంది. ఈ క్రమంలో జులై 3న వనస్థలిపురానికి చెందిన జానా కిరణ్ కుమార్ అనే ప్రధాన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఈ ముఠా వెనుక ఉన్న అంతర్జాతీయ నెట్‌వర్క్ బయటపడింది. ముఠాలోని కీలక సభ్యులు దుబాయ్, నెదర్లాండ్స్, మయన్మార్ వంటి దేశాల నుంచి తమ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, పోలీసులకు చిక్కకుండా నెదర్లాండ్స్‌కు చెందిన ఐపీ అడ్రస్‌లను వాడుతున్నట్లు గుర్తించారు. ఏజెంట్లకు చెల్లింపులను క్రిప్టో కరెన్సీ రూపంలో జరిపేవారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, "టెలిగ్రామ్ ఛానెల్స్, టొరెంట్స్ ద్వారానే కాకుండా కొత్తగా 'ఎంవో' అనే పద్ధతిలోనూ పైరసీ చేస్తున్నారు. థియేటర్లలో కెమెరాలతో రికార్డ్ చేయడమే కాక, శాటిలైట్ సిగ్నల్ ను కూడా హ్యాక్ చేసి పైరసీకి పాల్పడుతుండటం ఆందోళన కలిగించే విషయం. దీనివల్ల నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారు" అని అన్నారు. ఈ ముఠా ఇప్పటివరకు తెలుగు, తమిళం, హిందీతో కలిపి సుమారు 40 చిత్రాలను పైరసీ చేసినట్లు ఆయన తెలిపారు.

# బాకీ కార్డుతో రేవంత్ భరతం పడతాం

## కాంగ్రెస్ అభయ హస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం : కేటీఆర్

హైదరాబాద్ **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు తమ పార్టీ ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమంతో రేవంత్ సర్కార్ భరతం పట్టబోతున్నామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్‌ఎస్సేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి%ౌ% సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ%ౌ%ఎన్నికల సమయంలో తామిచ్చిన హామీల గురించి ప్రజలు మరిచిపోయారనే భావనలో కాంగ్రెస్ నాయకులున్నారని విమర్శించారు. కానీ ప్రజలకు అన్ని విషయాలూ గుర్తున్నాయని చెప్పారు. 'కాంగ్రెస్ అభయహస్తం' అంటూ అధికార పార్టీ నేతలు ఆర్భాటపు ప్రకటనలు గుప్పిస్తున్నారనీ, వాస్తవానికి అదే ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తం కాబోతోందని ఎద్దేవా చేశారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగమవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కూడా కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని గుర్తు చేశారు. వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపినాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లోని అన్ని సీట్లనూ బీఆర్‌ఎస్ కైవసం చేసుకుందని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్‌ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.

# నిండుకుండల్లా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

దీనితో అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రాజెక్టు 10 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 158 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 94,383 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 96,003 క్యూసెక్కులను బయటకు పంపుతున్నారు. 29.917 టీఎంసీల పూర్తి సామర్థ్యం గల ప్రాజెక్టులో ప్రస్తుతం 18.237 టీఎంసీల నీరు ఉంది. ఇక నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. 39 గేట్లను ఎత్తివేసి 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి 3,40,000 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1091 అడుగుల పూర్తి స్థాయి నీటి మట్టానికి, ప్రస్తుతం 1083.30 అడుగుల వద్ద ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి, ప్రస్తుతం 54.623 టీఎంసీల నీటి నిల్వ ఉంది. కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1,50,244 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు 21 గేట్లను ఎత్తివేసి 1,51,144 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా, ప్రస్తుతం 1401.22 అడుగుల వద్ద ఉంది. అలాగే, 17.802 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి ప్రస్తుతం 12.736 టీఎంసీల నీటి నిల్వ ఉంది. నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి రికార్డు స్థాయిలో ఇన్ ఎ÷-లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోని 26 గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 5,86,379 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే మొత్తాన్ని బయటకు పంపుతున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 585.50 అడుగులకు చేరింది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 44.3 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 30 సెప్టెంబర్ 2025

# ప్రకృతిని,పూలను పూజించే గొప్ప సంస్కృతికి నిదర్శనమే సద్దుల బతుకమ్మ

**పలు కాలనీలలో బతుకమ్మ సంబరాలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు..**

**పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సద్దుల బతుకమ్మ గొప్పతనం తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని ప్రకృతిని,పూలను పూజించే గొప్ప సంస్కృతికి నిదర్శనమని ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్నగర్ పట్టణంలోని గాంధీ నగర్ కాలనీ రైతు కాలనీ,శ్రీనగర్ కాలనీ,గంజ్,ఆఫీసర్స్ కాలనీలలో బతుకమ్మ సంబరాల వేడుకులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు హాజరై బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నందీశ్వర్,ప్రేమలత యుగేందర్,చెట్ల పావని నరసింహులు,బీఎస్ సుధీర్,చింటూ ప్రతాప్,మానస యాదగిరి,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,నాయకులుఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,వేణు,సత్యం, శ్రీనివాస్,దినేష్ సాగర్,జయంత్ రెడ్డి,చెరుకు శివ, అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నివాసంలో వైభవంగా బతుకమ్మ సంబురాలు..

**బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దంపతులు..**



**ప్రజావినికిడి,(పరిగి):**వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నివాసంలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,సతీమణి టి.ఉమారామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



జరుపుకున్నారు.వివిధ రకాల పూలతో బతుకమ్మల పేర్చి మహిళలు ఆట,పాటలతో నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, దంపతులు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకాని,బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైనదని,ఈ పండుగలో తెలంగాణ సాంప్రదాయం,ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని తెలిపారు.

# ధర్మాన్ని కాపాడే శక్తి స్వరూపిణిగా దుర్గమాతని కొలుస్తాం..: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**మొగిలిగిద్ద,రాంనగర్ లో,శివాజీ చౌక్ లలో దుర్గమాత పూజా కార్యక్రమం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ధర్మాన్ని,నైతిక క్రమాన్ని కాపాడే శక్తిగా,భగవంతుని శక్తి స్వరూపిణిగా దుర్గమాతని కొలుస్తామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ లోని రామ్ నగర్,శివాజీ చౌక్,మొగిలిగిద్ద దుర్గ మాత మండపాలలో శరన్నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో పాల్గొనారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నందీశ్వర్,శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,మొగిలిగిద్ద మాజీ సర్పంచ్ అనుమారి వెంకటయ్య,యువ నాయకులు అనుమరి రాజు,గుట్ట రాజు,ప్రకాష్ చారి అమృత్ సాగర్,కందివనం శివ రమేష్ రమేష్,కటిక సంగేమ్ నర్సింగ్,హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు..

**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 29,**శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని వివిధ బస్తీలో సోమవారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలందరూ వివిధ రకాల పూలతో అందంగా తయారు చేసిన బతుకమ్మలను పేర్చి బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతి పంపించేలా పాటలు పాడుతూ,ఒకరికి ఒకరు పసుపు తెచ్చుకొని అనంతరం బతుకమ్మ నిమజ్జనం చేసే ముందు మళ్ళీ ఒకసారి అందరి బతుకమ్మలను ఒకచోట చేర్చే సామూహికంగా బతుకమ్మ పాడారు శంషాబాద్ లోని ఆయాబస్థీలు బతుకమ్మ వేడుకలతో సందడిగా నిలిచాయి.



# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు

## రాక్ టౌన్ కాలనీ, ఏసీఈ రత్న అపార్ట్మెంట్ లో ఘనంగా వేడుకలు..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):సెప్టెంబర్ 29**,తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వాడవాడలా సోమవారం అంబరాన్నంటాయి .ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో జరుపుకున్న ఆడపడుచులు తొమ్మిదో రోజ సద్దులబతుకమ్మతో ముగిసాయి.ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు,ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప చెరువులు,కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు.రాక్ టౌన్ కాలనీ రెసిడెన్సీ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.తొమ్మిది రోజుల పాటు ఇక్కడ ప్రతిరోజు మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. చివరి రోజు కాలనీ మహిళలు సద్దుల బతుకమ్మలతో తరలి వచ్చి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్,ప్రధాన కార్యదర్శి ఎన్.జైపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఈ బతుకమ్మ వేడుకలు ఘనంగా,ప్రశాంతంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు బతుకమ్మలతో వచ్చిన మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా స్థానిక కాలనీలోని ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ లో కూడా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి మహిళలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. అపార్ట్మెంట్ లోని మహిళలందరు తమ తమ బతుకమ్మలతో ఆటపాటతో వేడుకలు జరుపుకున్నారు. అపార్ట్మెంట్ అసోసయేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, కోశాధికారి ఏ.రవీందర్ రెడ్డిల పర్యవేక్షణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు..

## శివమారుతీ గీతా అయ్యప్ప మందిరం, వినాయక గంజ్ లో బతుకమ్మ సంబరాలు..

**బతకమ్మ ఆడి ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని శివ మారుతీ గీత అయ్యప్ప మందిరం,వినాయక గంజ్ లో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు సోమవారం సాయంత్రం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.షాద్ నగర్ మున్సిపాలిటి ఆధ్వర్యంలో వినాయక గంజ్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళలతో కలిసి బతకమ్మ ఆడి వారి ని ఉత్సాపరిచారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ సునీత ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను శాలువాతో సత్కరించి బతుకమ్మ సంబరాలకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ఆత్మను ప్రతిబింబించే గొప్ప పండుగ అని, సద్దుల బతుకమ్మ రోజు ప్రతి ఇంట్లో ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడిపాడుతూ సంబరాలు చేసుకోవడం మన సంప్రదాయాన్ని ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు.ఈ పండుగ సమాజంలో సఖ్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడమే కాకుండా,ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ప్రజలందరికీ ఈ సద్దుల బతుకమ్మ శాంతి,సౌఖ్యం, ఐశ్వర్యం,ఆనందం తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబార్ అలీ ఖాన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మహమ్మద్ ఇబ్రహీం,మాజీ కౌన్సిలర్లు అగ్గనూర్ విశాల,విజయ శ్రీ,సరితా,సర్వర్ పాషా,ఎస్సై సుశీల,వర్ష గౌడ్,బాల గంగాధర్ తిలక్,మన్నే రవి ముదిరాజ్,యాదగిరి యాదవ్ జ్,ముబారక్ అలీ ఖాన్,ఖదీర్, వాసు,జగదీష్,శేఖర్,శేఖర్ గుప్తా, శేఖరప్ప,మహేందర్, షఫీద్దిన్,దిలీప్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రశ్నిస్తే కేసులా..?

**కేసు పెట్టినందుకు సీఐ కు ఇప్పటికీ స్పందించని స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు..**

**దస్తగిరి లింగం మృతి దేవుడు ముందే మాకు చెప్పుంటే పర్మిషన్ తీసుకునేవాళ్ళం..**

**మమల్ని ఏమన్నా చేయండి..భాదిత కుటుంబాన్ని మాత్రం ఆదుకోండి..**

**రాజ్యాంగ హక్కులను కాలరాయడం మీకే చెల్లింది..పసుపుల ప్రశాంత్..**



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):**అకారణంగా ఒక కుక్కను చంపితే ఎన్నో సంఘాలు పోరాడుతున్న ఈ తరుణంలో విధి వైపరీత్యం వల్ల,నాయకుల నిర్లక్ష్య ధోరణితో ఒక మనిషి నిండు ప్రాణం పోతే,చనిపోయిన మనిషిని నమ్ముకున్న భార్యా పిల్లల పరిస్థితి రోడ్డున పడుతుంటే,అటువంటి బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరగాలని కోరడం ప్రజాస్వామ్యంలో ఇంత తప్పా..? అని భారతీయ జనతా పార్టీ నాయకుడు పసుపుల ప్రశాంత్ ప్రశ్నిస్తున్నారు. అన్యాయమైపోతున్న దస్తగిరి లింగం కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సామరస్య పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేస్తే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మృతదేహాన్ని పక్కకు జరపాలని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని, ధర్నా చేయడానికి పర్మిషన్ తీసుకోలేదని అందరిపై లాఠీ చార్జ్ చేయడం న్యాయమేనా అని ప్రశ్నిస్తూ,ఒకవేళ దస్తగిరి లింగం ముందే చనిపోతాడని మేము ఊహించి ఉంటే కచ్చితంగా పోలీసుల పర్మిషన్ తీసుకునే వాళ్ళమని,లేక బ్రహ్మంగారిలా కాలజ్ఞానమైన తెలిసి ఉంటే పోలీసుల పర్మిషన్ తీసుకునే వారిమని,పోలీసులు అధికారంలో ఉన్న నాయకులకు తొత్తులుగా మారకుండా,ప్రజల డబ్బుల చేత జీతాలు తీసుకునే ప్రతి ఒక్క అధికారి ప్రజలకు మేలు చేసే విధంగా తమ అధికారాన్ని వినియోగించాలి కానీ, నాయకులకు ఊడిగం చేయడానికి మీకు రాజ్యాంగం అధికారం ఇవ్వలేదని విషయాన్ని గ్రహించాలని అన్నారు. ఇప్పటికీ ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం,
ఆ కుటుంబానికి న్యాయం చేయకపోవడంపై ఆంతర్యం ఏమిటో తెలియజేయాలన్నారుఒక ప్రతిపక్ష నాయకునిగా బ్రిడ్జ్ నిర్మాణం పై అప్పట్లో ధర్నాలు నిర్వహించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని పూర్తిగా మర్చిపోయిన ఎమ్మెల్యే,అభివృద్ధి నిర్మాణం లేకపోవడం వలన ఇప్పటికే ముగ్గురు మృతి చెందారని ఆ మృతికి కారణంగా ప్రస్తుత ఎమ్మెల్యే పై కూడా కేసులు నమోదు చేయాలని,వాటిని ప్రభుత్వ కేసులు గానే పరిగణించాలని అన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యుతంగా ధర్నాలు నిర్వహించడం కూడా తప్పా,బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేయడం తప్పయితే,మరి ధర్నాలు ఎక్కడ చేయాలో తెలియజేయాల్సిన అవసరం పోలీసులకు ఉందని,ఒకవేళ సొంత పార్టీ వాళ్లకే ఈ విధంగా జరిగితే ఎమ్మెల్యే ఇప్పటివరకు స్పందించకుండా ఉంటాడా,సొంత పార్టీ వాళ్లు ఇలా చేసే వారి పైన కూడా కేసులు బనాయింపజేస్తాడా అని అడుగుతున్నారు. ప్రజల పక్షాన నిలబడాల్సిన పోలీసులు రాజకీయ నాయకుల పక్షాన నిలబడి ప్రజలకు అన్యాయం చేస్తుంటే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ నిలబడుతుందని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తుంటే ప్రజా పాలన అని చెప్పుకుంటున్న నాయకులు పోలీసులను వాడుకొని అరెస్టులు చేస్తూ కేసులు బలాయిస్తుంటే అసలు ప్రజాస్వామ్యం ఉందా అని అనుమానం తలెత్తుతుందని అన్నారు.మాపై కేసులు పెట్టుకుంటే ఎన్నైనా పెట్టుకోండి కానీ బాధితులకు మాత్రం న్యాయం చేయండి అంటూ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికి కూడా మమ్మల్ని ఒక ప్రతిపక్ష పార్టీ గానే పరిగణిస్తున్నారు. తప్ప బాధితుల తరపున పోరాటం చేస్తున్నామనే విషయాన్ని అటు పోలీసులు కానీ ఇటు నాయకులు కానీ గ్రహించలేక పోతున్నారని,ఇప్పటికైనా మృతి చెందిన దస్తగిరి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కోరారు.

# దుర్గామాత అనుగ్రహంతో ప్రజల ఆటంకాలు తొలగాలి

## -ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్‌నగర్):దుర్గామాత అనుగ్రహంతో ప్రజల జీవితాలలో ఉన్న ఆటంకాలు తొలిగి,సకల మంగళకార్యాలు జరగాలని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.

షాద్‌నగర్ పట్టణంలోని కోటమైసమ్మ ఆలయంలో జరిగిన దుర్గామాత ప్రత్యేక పూజా,అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్న ఆయన, శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికత, భక్తిశ్రద్ధలకు ప్రతీక.ఈ పూజలు సమాజంలో శాంతి,ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.తరువాత దేవునిపల్లిలో దుర్గామాత మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లోనూ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్,కానుగు అనంతయ్య,ప్రేమలత యుగేందర్,ఏ. శ్రీనివాస్ గౌడ్,పిల్లి శేఖర్,మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాధవి రవీందర్,కిషన్ నగర్ మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్, మణికంఠ,చెరుకు శివ,జయంత్ రెడ్డి, బాలరాజ్,మల్లేష్ గౌడ్,సంపత్, సాయి,శివ,కార్తీక్ గౌడ్,నవీన్,దినేష్ సాగర్,ప్రశాంత్,మల్లేష్ యాదవ్,కుర్వ కుమార్,సురేష్, యాదయ్య,రాకేష్, ఈశ్వర్,సుమన్,ఆంజనేయులు,ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలి..

**ఇట్టి నిబంధన వలన గ్రామీణ స్థాయిలో నాయకత్వ లోపం ఏర్పడింది..**

**ఇది ప్రజాసామ్య విరుద్ధం..పసుపుల ప్రశాంత్ డిమాండ్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు మౌలిక హక్కు అయితే,ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికి ఎన్నికల్లో పోటీకి అడ్డంకులు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ఈ నిబంధన వల్ల సహజమైన గ్రామీణ నాయకత్వం అణచివేయబడింది, అభివృద్ధి దెబ్బతింది.దక్షిణ భారతదేశంలో హిందూ జనాభా తగ్గిపోవడానికి ఈ చట్టం ప్రధాన కారణమైంది.కుటుంబ వ్యవస్థ సహజంగా కొనసాగడాన్ని ఇది నిరోధిస్తోంది.దీని వలన సమాజంలో అసమతౌల్యం పెరుగుతోంది. భవిష్యత్ తరాల భద్రతపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.ఇప్పటివరకు ఈ నిబంధన వల్ల ఎలాంటి ఉపయోగం రాలేదు.ప్రజలకు మేలు జరగకపోగా,గ్రామీణ ప్రజాస్వామ్యానికి,నాయకత్వానికి నష్టం మాత్రమే కలిగింది. సమాజ శ్రేయస్సు కోసం ముందుకు రావాలనుకునే నిజమైన నాయకత్వం కూడా ఈ నిబంధన వలన బయటకు రాలేక బలైపోతోంది.ప్రజల మౌలిక హక్కులను హరించే ఈ చట్టాన్ని ప్రభుత్వం,రాష్ట్ర ఎన్నికల సంఘం వెంటనే రద్దు చేయాలని బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ఈ నిబంధన కొనసాగితే ప్రజాస్వామ్యం వెనకబడిపోతుంది,సమాజం ప్రమాదంలో పడుతుంది.అందువల్ల ఈ చట్టాన్ని వెంటనే తొలగించకపోతే ప్రజలతో కలిసి తీవ్ర ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# సొంత గూటికి చేరుకున్న ముర్షద్..



**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అందే బాబన్నా పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని జిల్లేడు చౌదరి గూడ మండలంలోని ఎదిర గ్రామానికి చెందిన ముర్షద్ బీజేపీ పార్టీలో చేరారు.కొంత కాలం క్రితం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన, తిరిగి ప్రజాసేవకు అనువైన వేదిక బీజేపీ అని భావించి,సొంత గూటికి చేరారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు.ఈ సందర్భంగా అందే బాబన్నా పార్టీ కండువా కప్పి, ఆహ్వానించారు. ముర్షద్ చౌదరి గూడ మండలంలోనే కాకుండా ఎదిర గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామ అభివృద్ధికి కృషి చేశారు.సామాజిక సేవ పట్ల ఆయన చూపిన ఆసక్తి,ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుదనం స్థానికంగా మంచి పేరు తెచ్చిపెట్టాయి.రాబోయే స్థానిక ఎన్నికల్లో ముర్షద్ చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి,పసుపుల ప్రశాంత్, ఎదిర రాజు,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

## చాకలి దాని గుట్ట తండాలో జెండావిష్కరణ..

**గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేసిన మాజీ ఉపముఖ్యమంత్రి సుఖ్జిందర్ సింగ్ రంధావా..**

**పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివచరణ్ రెడీ,జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, జంగా నరసింహ యాదవ్..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని చాకలిదని తండా పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ అలాగే లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావాకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వాగతం పలికారు. స్థానిక శాసన సభ్యులు,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక గిరిజనులు ఆయనతో సంప్రదాయ నృత్యం చేశారు.అంతకన్నా ముందు చాకలి దాని గుట్ట తండాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి,సుదర్శన్ గౌడ్,హరినాథ్ రెడ్డి,ఎస్సి సెల్ శ్రీనునాయక్, తులసిరంనాయక్,రాజు నాయక్,గబ్రు,కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.

## పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్ ,లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావా కు స్వాగతం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో గణ స్వాగతం పలికిన స్థానిక శాసన సభ్యులు,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అగ్గనూర్ బస్వం,మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గంగమోని సత్తయ్య, సుదర్శన్ గౌడ్, కృష్ణారెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదించేది అమ్మవారు..

## -. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**పతంజలి యోగా సెంటర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..**

**సరస్వతీ దేవి అమ్మవారుగా దివ్య దర్శనం..**

**సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మహిళా మణులతో బతుకమ్మ ఆట ఆడి అందరినీ ఉత్సాహపరిచిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**అమ్మలగన్నా అమ్మ ఆది పరాశక్తి జగన్మాత మనుషులలోని దుర్గుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదించే అందరి కల్పవల్లి అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.పతంజలి యోగ సెంటర్లో నిర్వహింపబడుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్న సాయం సంధ్యా వేళ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పురోహితుల తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందుకున్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి కండువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకి అయిన అమ్మవారు అందరి కోరికలు ఈడేర్చి నెరవేర్చే అందరి కల్పవల్లి నియమ నిష్ఠలతో శ్రద్ధాసక్తులతో పూజిస్తే కోరిన వరాలను ఇస్తుందని,శక్తికి ప్రతీక అయిన అమ్మవారు తన అమూల్యమైన శక్తితో మనిషిలోని దుర్ఘుణాలను పారద్రోలి సద్గుణాలను ప్రసాదిస్తుందని,మనిషి లోపల సద్గుణాలు ఉన్నప్పుడే ఉన్నత వంతుడు అవుతాడని,అమ్మవారి దయవలన అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

### బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తీరొక్క పూలతో గౌరమ్మ దేవికి మొక్కులు సమర్పించి పూలను పేర్చి అమ్మవారిని ఆరాధించే పూల పండుగ మన బతుకమ్మ పండుగ అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పతంజలి యోగ సెంటర్లో బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొని మహిళా మణులు అందరితో కలిసి బతుకమ్మ ఆడి అందరిని ఉత్సాహపరచగా, ఎమ్మెల్యే బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని తమతోపాటే బతుకమ్మ ఆడినందుకు కాలనీ మహిళలందరూ హర్షతిరేకంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని అడుగులు వేయగానే బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,సీనియర్ నాయకులు అగ్గనూరి బస్వం,మైనార్టీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం,సర్వర్ పాషా,ముబారక్ అలీ ఖాన్,బాలగంగాధర్ తిలక్ లతోపాటు దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో కాలనీ మహిళలు,అమ్మవారి భక్త మహాశయులు పాల్గొన్నారు.



# వేద మంత్రాలతో చండీ హెూమం






**ప్రజావినికిడి,(మల్కాజ్ గిరి):**దేవి శరన్నవరాత్రి సందర్భంగా సోమవారం అమ్మవారి మూల నక్షత్రం పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ మల్కాజ్ గిరిలో శివ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంజన్న అధ్వర్యంలో పంతులు రాధాకృష్ణ సహకారంతో చండి హెూమమం వేదమంత్రాల ఉచ్చరణతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరమేష్,రఘు కుమార్,వేణు, శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్,సోమనాథ చారీ కాలనీ వాసులు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు..

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు..

### అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు..

### గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు.. అభ్యర్థులకు బలమవుతాయి..





**ప్రజావినికిడి,(పాలేరు):**
కూసుమంచి: మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి.ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది.ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు.అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ,కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్,బీటీ రోడ్లు,సీసీ రోడ్లు,మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు.ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి అని అన్నారు.గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు,పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు.రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# ప్రశ్నిస్తే థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా..?

## ఇదేనా ప్రజా పాలన అంటే..?

### యువ రైతుపై థర్డ్ డిగ్రీ దాడిని ఖండించిన గిరిజన నేత ఆకాష్ నాయక్..

### దాడి చేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొత్తపేట తండాలో యువ రైతు దానవత్ సాయి సిద్దుపై జరిగిన థర్డ్ డిగ్రీ దాడిని గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. యూరియా కోసం ధర్నా చేసినందుకు యువరైతుపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన పేరిట దౌర్జన్యం చేయడమేనా? సామాన్యుల సమస్యలను విని పరిష్కరించాల్సిన పోలీసులు,వారిపైనే దాడులకు దిగడం ఏమిటి? ఇదా ప్రజాస్వామ్యం? ఇదా ప్రజల రక్షణ? అని ఆకాష్ నాయక్ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికీ తన హక్కుల కోసం నిలబడే, ప్రశ్నించే స్వేచ్ఛ ఉందని,ఆ హక్కును అణచివేసే ప్రయత్నాలను సహించబోమని ఆయన హెచ్చరించారు.ఒక జాతిని కించపరిచేలా పోలీసులకు ఏమైనా ప్రత్యేక చట్టాలు ఉన్నాయా..? ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ నా అంటే ఇదేనా..? సామాన్యులను రక్షించాల్సిన పోలీసులు దాడులకు పాల్పడితే,ప్రజలు భయంతో బతకాలా? ఈ దారుణ సంఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలి.నిష్పక్షపాత దర్యాప్తు జరిపి,బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు.ప్రజల గొంతుకను అణచివేసే ఏ చర్యనైనా తీవ్రంగా ఎదుర్కొంటామని,న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.వాడపల్లి పోలీసులపై,ఒక యువ గిరిజన రైతును థర్డ్ డిగ్రీ పద్ధతులతో హింసించినందుకు, వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

# ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 5 కె వాక్ కార్యక్రమం..






**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
సోమవారం రోజు ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిర్వహించిన 5 కె వాక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు వ్యాయామం చేయండి,గుండెను కాపాడుకోండి అని తెలిపారు.ఇటీవల కాలంలో చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి గుండెపోటు రావడం జరుగుతుంది. రక్తపోటు,షూగర్ మరియు కొలెస్ట్రాలు సాధారణ మోతాదులో ఉండేలా చూసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమం నీ నిర్వహించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త..





**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ బండ్లగూడ లోని జైపూర్ కాలనీ సర్వే నంబర్ 58 లో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నీ నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నవీన్, వెంకటేష్, శ్రీనివాస్,అశోక్ నాగోల్ వైశ్య సంఘం అధ్యక్షుడు మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో హాజరైన కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సచివాలయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సాంబశివరావు,మాజీ అధ్యక్షులు కూర్మారావు,ఆలయ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,శ్రీధర్ కాలనీప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి,మాజీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఆంజనేయులు,గోపాల్ రెడ్డి,శ్రీధర్,హరీష్,హరగోపాల్,విజయ్ ఫణి,సుధీర్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు శరత్ కుమార్,డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఓజోన్ హాస్పిటల్ లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబురాలు..



**ప్రజావినికిడి(ఎల్బీనగర్):సెప్టెంబర్ 29,**తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబురాలు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఓజోన్ హాస్పిటల్ లో సోమవారం అంబరాన్నంటాయి.ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన బతుకమ్మ వేడుకలను మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో జరుపుకున్న ఆడపడుచులు తొమ్మిదో రోజ సద్దులబతుకమ్మతో ముగిసాయి.ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఒకచోట ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ ఆట పాటలతో ఆడారు.అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ముఖద్వారం ప్రారంభం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్ కాలనీ నందు కీర్తిశేషులు కటికరెడ్డి కృష్ణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి-మౌనిక చే నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి శిలతోరణం(ముఖద్వారం)ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జైపూరి కాలనీలో సద్దుల బతుకమ్మ సంబరాలు..



**ప్రజావినికిడి,(నాగోల్):**
జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా బతుకమ్మ పండుగ చెప్పుకున్నారు.ఈ కార్యక్రమానికి జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి వంశరాజ్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ చివరి రోజు జరిగే సద్దుల బతుకమ్మ సంబరాలు నాగోల్ జైపూరి కాలనీ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయిమహిళా సోదరీమణులు ఈ పండుగ ఎంతో గొప్పగా చేస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.



# సమాజానికి కేపి సేవలు ఎంతో అవసరం..

### జర్నలిస్టుల శ్రేయస్సు కోసం కృషి చేయాలి:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### "జర్నలిస్టు కేపీ"నీ శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జర్నలిస్టు కేపీని కోరారు.షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ కు ఎన్నికైన నేపథ్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయనను అభినందించి శాలువా కప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు నాయకుడిగా ఇంతింతై ఎదుగుతూ,మరోవైపు సామాజిక సేవలో కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతూ కెపి సర్వత్రా ప్రశంసలు పొందుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉండాలని అన్నారు. తాను కూడా జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి.రఘు,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా యాదవ్, వెల్జర్ల సీనియర్ నాయకులు వాడియాల నరసింహారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మైనార్టీ నాయకులు జమ్రుద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జంగారి రవి,యువ నాయకులు జెట్టా మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

**సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన్గ ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే



ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు.
నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

హైదరాబాద్ **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు



ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

# వైసిపి డిజిటిల్ బుక్‌లో సొంత నేతలపైనే ఫిర్యాదులు

## విడుదల రజనిపై ఫిర్యాదు చేసిన నేతలు

అమరావతి **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి :** వైసీపీ కొత్తగా తెచ్చిన 'డిజిటల్ బుక్' యాప్‌లో ఆ పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. మాజీ మంత్రి విడదల రజినిపై తాజాగా ఫిర్యాదు అందింది. విడదల రజినిపై నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం ఫిర్యాదు చేశారు. 2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, తన ఇంటిపై రజిని దాడి చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ మంత్రి రజినిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. సొంత డిజిటల్ బుక్ యాప్‌లో ఫిర్యాదు అందడంపై వైసీపీలో కలకలం రేపింది.'2022లో చిలకలూరిపేటలోని నవతరం పార్టీ కార్యాలయం, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజిని దాడి చేయించారు. మాజీ మంత్రిపై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్‌కి డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశా. ఈ ఫిర్యాదుపై నాకు న్యాయం చేస్తే జగన్ చెప్పినట్లు వైసీపీ కార్యకర్తలకూ న్యాయం




జరుగుతుందనే నమ్మకం కలుగుతుంది' అని రావు సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ
డిజిటల్ బుక్ యాప్‌లో మాజీ మంత్రిపై ఫిర్యాదు చేసిన తర్వాత వచ్చిన టికెట్‌ను సుబ్రహ్మణ్యం మీడియాకు చూపించారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వైసీపీ కార్యకర్తల కోసం 'డిజిటల్ బుక్' వెబ్ సైట్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. తాజాగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో యాప్‌ను లాంచ్ చేశారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకు శ్రీరామ రక్ష అని జగన్ చెప్పారు. 'రెడ్ బుక్' గురించి మాట్లాడుతున్న వారికి 'డిజిటల్ బుక్' సమాధానం అని పేరొన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగితే యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అన్యాయం చేసిన వారు ఎక్కడున్నా శిక్ష పడేలా చేస్తామని జగన్ చెప్పుకొచ్చారు. ఇప్పుడు మాజీ మంత్రి పైనే ఫిర్యాదు అందడంతో వైసీపీలో కలకలం రేపింది.

# సరవస్వతీ దేవిగా కనకదుర్గమ్మ

## ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

విజయవాడ, **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి**
ఇంద్రకీలాద్రిపై 2025 దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. 'మూలా నక్షత్రం' కావడంతో సోమవారం సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి అర్ధ రాత్రి నుంచే భక్తులను అనుమతించారు. దీంతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. అమ్మవారి దర్శనానికి 8 గంటల సమయం పడుతోంది. వినాయక గుడి నుంచి సుమారు 3 కిమీ మేర భక్తులు బారులు తీరారు. ఉదయం 9:30 గంటలకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారని బెజవాడ ఆలయ అధికారులు



తెలిపారు. ఈరోజు 3 లక్షల పైచిలుకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూల నక్షత్రం సందర్భగా వీఐపీ, వీవీఐపీ దర్శనాలను రద్దు చేశారు. అన్ని క్యూ లైన్‌లలో ఉచిత దర్శనం ఏర్పాట్లు చేశారు. తిరుపతి తరహాలో భక్తులకు హోల్డింగ్ పాయింట్స్, పదికి పైగా కంపట్మెంట్స్ ఏర్పాటు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాటర్ బొట్టిల్స్, బిస్కెట్ పాకెట్స్, పాలు, మజ్జిగ పాకెట్స్ పంపిణి చేస్తున్నారు. సరస్వతిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న జగన్మాత దుర్గమ్మను కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 4:30 నిముషాలకు సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు

తిరుమల **సెప్టెంబర్ 29 ప్రజావినికిడి** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున




వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,




# ట్రోఫీని తిరస్కరించిన భారత ఆటగాళ్లు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించింది. కానీ ఆ తర్వాత జరిగిన పరిణామాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ తీసుకోవడానికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే ఆటగాళ్లు డగౌట్‌కు వెళ్లిపోయారు. భారత్ ట్రోఫీని తిరస్కరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. దీంతో గ్రౌండ్‌లో ఉన్న ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. టీమిండియా ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే సంబరాలు చేసుకున్నారు. ఈ ఊహించని సంఘటనతో దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భారత జట్టు ఈ విజయంతో 21 కోట్ల రూపాయల ప్రైజ్‌మనీ గెలుచుకుంది. భారత జట్టు ట్రోఫీ తీసుకోవడానికి నిరాకరించడంతో బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. అదే సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు కూడా తమ డ్రెస్సింగ్ రూమ్‌లోనే ఉండిపోవడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సంఘటన జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఈ టోర్నమెంట్‌లో.. మొదటి నుంచి వాతావరణం వేడిగా ఉంది. అంతకుముందు జరగాల్సిన ట్రోఫీ ఫోటో షూట్‌కు కూడా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. టోర్నమెంట్‌లో లీగ్, సూపర్ ఫోర్ మ్యాచ్‌లలో ఇరు జట్ల ఆటగాళ్లు షేక్ హ్యాండ్ కూడా ఇచ్చుకోలేదు.ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించి తొమ్మిదోసారి ఆసియా కప్ గెలుచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. 13 ఓవర్లలో 113/1 స్కోరుతో బలంగా కనిపించింది. కానీ భారత స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. పాకిస్థాన్ కేవలం 33 పరుగులలో 9 వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. కుల్దీప్ యాదవ్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో సహా మొత్తం నాలుగు వికెట్లు తీసి పాకిస్థాన్‌ను కుప్పకూల్చాడు. బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి ఒక్కొక్కరు రెండు వికెట్లు తీశారు.భారత్ 147 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ షురూ చేసింది. కానీ 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో తిలక్ వర్మ అద్భుతంగా ఆడి 51 బంతుల్లో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్, శివమ్ దూబేతో కలిసి ముఖ్యమైన భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును విజయం వైపు నడిపించాడు. చివర్లో రింకూ సింగ్ బౌండరీతో ఒక బంతి మిగిలి ఉండగానే భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు.

## బీసీసీఐ కొత్త ప్రెసిడెంట్‌గా

# మిథున్ మన్హాస్



భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుఅధ్యక్షుడిగా.. ఢిల్లీ మాజీ కెప్టెన్, డొమెస్టిక్ క్రికెట్ గ్రేట్ మిథున్ మన్హాస్ నియమితులయ్యాడు. ముంబైలోని కార్యాలయంలో జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో.. మిథున్ మన్హాస్‌ను ఏకగ్రీవంగా ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా, కార్యదర్శిగా దేవజిత్ సైకియా, సంయుక్త కార్యదర్శిగా ప్రభ్‌తేజ్ సింగ్ భాటియా, కోశాధికారిగా రఘురామ్ భట్ ఎన్నికైనట్లు వెల్లడించాయి. ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో 45 ఏళ్ల మిథున్ మన్హాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఇటీవల 70వ వసంతంలోకి అడుగు పెట్టడంతో రోజర్ బిన్నీ.. బీసీసీఐ అధ్యక్ష పదవికి ఆగస్టులో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో మిథున్ మన్హాస్ బీసీసీఐ అధ్యక్షుడిగా పని చేయనున్నాడు.1979 అక్టోబర్ 12న జమ్మూ కశ్మీర్‌లో జన్మించారు మిథున్ మన్హాస్.. టీమ్‌ఇండియా తరుపున అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అయినప్పటికి దేశవాళీ క్రికెట్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. సుదీర్ఘ దేశవాళీ కెరీర్‌లో 157 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు, 130 లిస్ట్-ఎ మ్యాచ్‌లతో పాటు 55 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం మన్హాస్‌కు ఉంది. మన్హాస్ ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో 1714 పరుగులు సాధించాడు, వాటిలో 27 సెంచరీలు ఉన్నాయి, వీటిలో 4126 పరుగులు ఉన్నాయి.అయితే భారత్ జట్టు తరపున ఒక్క మ్యాచ్ కూడా ఆడని మిథున్ మన్హాస్‌కి.. ఢిల్లీ క్రికెట్ వర్గాల్లో తెలివైన, చాకచక్యంగా వ్యవహరించే వ్యక్తిగా పేరుంది. క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాక మిథున్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌ను చక్కదిద్దేందుకు పరిపాలనా బాధ్యతలు చేపట్టాడు. ఇక మన్హాస్‌కు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ తన ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఫేజును ఇండియన్ ఆర్మీకి ఇచ్చిన సూర్యా

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను ఓడించింది. ఫైనల్ గెలిచిన తర్వాత, పాకిస్తాన్ మంత్రి చేతుల మీదుగా ఆసియా కప్ ట్రోఫీని స్వీకరించడానికి టీం ఇండియా నిరాకరించింది. దీని తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నుంచ ఒక ప్రకటన వెలువడింది, దీనిలో నిజమైన ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వద్ద ఉందో ఆయన వెల్లడించారు. మ్యాచ్ జెంటేషన్ తర్వాత, టీం ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అభిషేక్ శర్మతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు, అక్కడ వారు అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీని అంగీకరించకపోవడం గురించి మాట్లాడుతూ, “నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి, ఒక ఛాంపియన్ జట్టు ట్రోఫీని తిరస్కరించడం నేను ఎప్పుడూ చూడలేదు. మాకు అలా చేయడం చాలా కష్టం, సులభం కాదు. మేం వరుసగా మంచి మ్యాచ్‌లను గెలిచాం మరియు మేము ఈ ట్రోఫీకి అర్హులం. నేను ఎక్కువ చెప్పనవసరం లేదు, ఎందుకంటే మేం టోర్నమెంట్‌ను అద్భుతంగా ముగించాము.”ఆసియా కప్ ట్రోఫీ గురించి సూర్యకుమార్ యాదవ్ ఇలా అన్నాడు, “నాకు, ట్రోఫీ నా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంది. నా జట్టులోని 14 మంది ఆటగాళ్లు, సహాయక సిబ్బంది నా వద్ద ఉన్న నిజమైన ట్రోఫీ. నాకు, నిజమైన ట్రోఫీ ఆసియా కప్ ప్రారంభం నుంచి మాకు మద్దతు ఇచ్చిన వ్యక్తులే. మేము ఎప్పటికీ నాతో నిలిచి ఉండే మంచి



జ్ఞాపకాలతో ఇక్కడి నుంచి బయలుదేరుతున్నాము.” గెలిచిన తర్వాత, పెద్ద తెరపై ఇలా రాశారని సూర్యకుమార్ యాదవ్ అన్నారు: “భారతదేశం, 2025 ఆసియా కప్ ఛాంపియన్లు, మీరు దాని కోసమే ఆడుతున్నారు.” అని రాశారని ఆటగాళ్లందరూ దీనికి అంగీకరిస్తారని భావించాడు. అభిషేక్ శర్మ దానికి తల ఊపాడు. విజేత ఎవరని అక్కడే ఉన్న పాకిస్తాన్ మీడియాప్రతినిధిని అడిగాడు సూర్య, అతను కూడా మీరే అని చెప్పాడు. దీనికి సూర్య నవ్వుతూ స్పందిస్తూ “చూడండి, అతను అవును అని కూడా చెప్పాడు” అని అన్నాడు. ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యను టీం ఇండియా ప్రవర్తన గురించి ప్రశ్నించాడు, భారతదేశం పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని లేదా సల్మాన్ అలీ అఘాతో ఫోటోషూట్ చేయలేదని పేర్కొన్నాడు. పాకిస్తాన్ జర్నలిస్ట్ ప్రశ్నకు సూర్య రోహిత్ శైలిలో స్పందించాడు.మ్యాచ్ తర్వాత ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ సూర్యకుమార్ యాదవ్‌ను ఇలా అడిగాడు, “ఈ టోర్నమెంట్ అంతటా మీరు పాకిస్తాన్ జట్టుతో ప్రవర్తించిన విధంగా, మీరు కరచాలనం చేయలేదు, ట్రోఫీ కోసం ఫోటోషూట్ చేయలేదు, అప్పుడు మీరు విలేకరుల సమావేశం నిర్వహించారు, క్రికెట్‌లోకి రాజకీయాలను తీసుకువచ్చిన మొదటి కెప్టెన్ మీరేనని మీరు అనుకుంటున్నారా” సూర్యకుమార్ యాదవ్ మొదట “నువ్వు మాట్లాడాలనుకుంటున్నావా లేదా” అని అడిగాడు. తర్వాత, నవ్వుతూ, ఒక మీమ్ వీడియో శైలిలో, “నువ్వు కోపంగా ఉన్నావా నాకు ఆ ప్రశ్న కూడా అర్థం కాలేదు” అని అన్నాడు. సూర్య స్పందన అక్కడున్న వారందరినీ నవ్వించింది.ఇంతలో, ఒక జర్నలిస్ట్, “మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని స్వీకరించబోమని %ూజజ%కి %దీజజ×% ఇమెయిల్ పంపింది. ఇది అధికారిక నిర్ణయమా లేక మీ వ్యక్తిగత నిర్ణయమా” అని అడిగాడు. సూర్య, “మీరు ఏ ఇమెయిల్ గురించి ప్రస్తావిస్తున్నారో నాకు తెలియదు, కానీ ఈ నిర్ణయం మైదానంలోనే తీసుకున్నాం. మీరు ఎప్పుడు గెలుస్తారు, చాలా బాగా ఆడినప్పుడే కదా, టోర్నీ మొత్తం బాగా ఆడాం మేం ట్రోఫీకి అర్హులం కాదా.” అప్పుడు జర్నలిస్ట్ అవును అని అన్నాడు, దానికి సూర్య, “మీరు ఇప్పటికే దానికి సమాధానం ఇచ్చారు” అని బదులిచ్చారు.“నేను క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి, ఛాంపియన్ జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం నేను మొదటిసారి చూశాను. మేము చాలా కష్టపడి ఈ టోర్నమెంట్‌ను గెలుచుకున్నాము.

# రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ విమర్శలు



పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై ఆ దేశ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ విమర్శలు గుప్పించాడు. అతని కారణంగానే ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ ఓటమిపాలైందని చెప్పాడు. అతను కాస్త కట్టడిగా బౌలింగ్ చేసుంటే భారత్‌పై పాకిస్థాన్ గెలిచేదని అభిప్రాయపడ్డాడు. ఆదివారం జరిగిన ఆసియా కప్ 2025 ఫైనల్లో టీమిండియా 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓడించిన సంగతి తెలిసిందే. ఒకే ఎడిషన్‌లో పాకిస్థాన్‌ను మూడు సార్లు ఓడించి టీమిండియా ఛాంపియన్‌గా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా 9వసారి ఆసియా కప్ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో హరిస్ రౌఫ్ 3.4 ఓవర్లు బౌలింగ్ చేసి 50 పరుగులు సమర్పించుకున్నాడు. కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. మిగతా బౌలర్లంతా కలిపి 100 పరుగులిస్తే.. అతనొక్కడే 50 రన్స్ ఇచ్చుకున్నాడు. అతని వైఫల్యమే పాకిస్థాన్ కొంపముంచింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన వసీమ్ అక్రమ్.. హరిస్ రౌఫ్‌కు పలు ఘాటైన సూచనలు చేశాడు. రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని, లేకుంటే ఆట నుంచి తప్పుకోవాలని హితవు పలికాడు. దురదృష్టవశాత్తూ హరిస్ రౌఫ్ బౌలర్‌గా రన్‌మెషీన్ అయ్యాడు. ముఖ్యంగా భారత్‌తో మ్యాచ్ అనగానే ధారళంగా పరుగులు ఇచ్చుకుంటున్నాడు. నేను ఒక్కడినే అతన్ని విమర్శించడం లేదు. దేశం మొత్తం అతన్ని తిట్టని తిట్లు తిడుతోంది. అతను టెస్ట్ ఫార్మాట్ ఆడటం లేదు. ఆటలోనూ మెరుగవ్వడం లేదు. కనీసం నాలుగు, ఐదు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లైనా ఆడాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడనప్పుడూ జట్టులో కొనసాగకూడదు. పీసీబీ కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలి. రెడ్ బాల్ క్రికెట్ ఆడని ఆటగాళ్లను జట్టు నుంచి తీసేయాలి.’అని వసీమ్ అక్రమ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వకార్ యూనిస్ సైతం ఏకీభవించాడు. సల్మాన్ అలీ అఘా కెప్టెన్సీ కూడా సరిగా లేదని వసీమ్ అక్రమ్ చురకలంటించాడు. అతని అనాలోచిత నిర్ణయాలు కూడా ఓటమికి కారణమయ్యాయని చెప్పాడు.హరిస్ రౌఫ్ 15వ ఓవర్‌లో 17 పరుగులు ఇచ్చుకోవడం ఫైనల్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. 18వ ఓవర్‌లో 13 పరుగులు ఇచ్చిన రౌఫ్.. ఆఖరి ఓవర్‌లో4 బంతుల్లో 12 పరుగులు ఇచ్చుకున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్‌లోనూ హరిస్ రౌఫ్ బౌలింగ్‌లోనే కోహ్లీ సిక్స్‌లు బాది చిరస్మరణీయ విజయాన్నందించాడు. అతని బౌలింగ్‌లో కోహ్లీ కొట్టిన సిక్స్‌లు ఆ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి. ఇప్పటి వరకు భారత్‌పై ఆడిన ఏడు టీ20ల్లో హరిస్ రౌఫ్ 8.66 ఎకానమీ, 25.66 సగటుతో 231 పరుగులు సమర్పించుకున్నాడు. హరిస్ రౌఫ్‌పై భారత అభిమానులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. ‘ఆట తక్కువ.. ఎక్స్‌ట్రా ఎక్కువ’అని కామెంట్ చేస్తున్నారు.

# అత్యంత ఒడిదుడుకులతో సాగిన తిలక్ వర్మ కెరీర్

నంబూరి ఠాకూర్ తిలక్ వర్మ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. పహల్గాం ఉగ్రదాడిలో భారతీయ వనితల తిలకాన్ని పాక్ ఉగ్రమూక తుడిచేస్తే..ఆసియా కప్ 2025 టోర్నీ ఫైనల్లో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ తెలుగు తేజం భారత్‌కు విజయ తిలకాన్ని దిద్దాడు. అయితే ఈ మ్యాచ్ తర్వాత సోషల్ మీడియా వేదికగా ఓ మాట బాగా వైరల్ అయ్యింది.పాకిస్థాన్ జట్టు అభిషేక్ శర్మ కోసం బాగా ప్రిపేర్ అయ్యి ఔట్ చేస్తే.. ఔటాఫ్ సిలబస్‌లా తిలక్ వర్మ దూసుకొచ్చి విజయాన్ని అందించాడు. పాక్ మాజీ క్రికెటర్లు సైతం అభిషేక్ శర్మను ఔట్ చేస్తే మ్యాచ్ గెలిచినట్లేనని పాక్ ఆటగాళ్లకు నూరిపోసారు. అలానే అభిషేక్ శర్మను ఔట్ చేసిన అనంతరం పాకిస్థాన్ సంబరాలు చేసుకుంది. కానీ తిలక్ వర్మ మాత్రం చివరి వరకు నిలబడి.. పాక్ ఆశలను గల్లంతు చేశాడు.హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ దేశవాళీ క్రికెట్‌లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్‌లో గత నాలుగు సీజన్లుగా ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడుతున్నాడు. ఈ ఏడాదే ఇంగ్లండ్ కౌంటీల్లోకి అడుగుపెట్టాడు. హాంప్‌షైర్ తరపున బరిలోకి దిగాడు. 2023లో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే అందరి క్రికెటర్లలానే అతని క్రికెట్ జర్నీ కూడా అంత సాఫీగా ఏమీ సాగలేదు. ఒక లోయర్ మిడిల్ క్లాస్ కుటుంబంలో పుట్టిన తిలక్ వర్మ కెరీర్ అత్యంత ఒడిదుడుకులతో సాగింది.నంబూరి నాగరాజు, గాయత్రి దేవి దంపతులకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నవాడే తిలక్ వర్మ. నాగరాజు ఒక సాధారణ ఎలక్ట్రీషియన్. తన కుటుంబ పోషణ కోసం ఎంతో కష్టపడ్డాడు. తిలక్ వర్మకు చిన్నతనం నుంచే క్రికెట్ అంటే ఇష్టం. అందరి కుర్రాళ్లలానే సరదాగా క్రికెట్ ఆడేవాడు. అయితే తన 11వ ఏట టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడుతున్న తిలక్ వర్మను సలామ్ బయాష్ అనే క్రికెట్ కోచ్ చూశాడు. 11 ఏళ్ల వయసులోనే అద్భుతంగా ఆడుతున్న తిలక్ వర్మను చూసి ఫిదా అయ్యాడు. అతని ప్రతిభను గుర్తించిన సలామ్ బయాష్ క్రికెటర్‌గా మంచి కెరీర్ ఉంటుందని తండ్రి నంబూరి నాగరాజుకు చెప్పాడు. కానీ తిలక్ వర్మ కోచింగ్ కోసం ఖర్చు చేసే స్థోమత తనకు లేదని ఆయన అన్నాడు. అయితే కోచ్ సలామ్ బయాష్.. ఆ ఖర్చులన్నీ తానే భరిస్తానని చెప్పి నాగరాజును ఒప్పించాడు.సలామ్ కోచ్‌గా పని చేస్తున్న లీగాలా క్రికెట్ అకాడమీలో తిలక్ వర్మను తన సొంత ఖర్చుతో చేర్పించాడు. అంతే కాకుండా తిలక్‌కు అవసరమైన కిట్, ఇతర సామాగ్రితో పాటు రవాణ ఖర్చులను కూడా సలామ్ భరించాడు. తిలక్ వర్మ 11వ ఏట నుంచి సలామ్ బయాష్ అన్నీ తానై చూసుకున్నాడు. తిలక్‌కు ఒక మెంటార్‌లా వ్యవహరించి.. ఒక మంచి బ్యాటర్‌గా తీర్చిదిద్దాడు. కొడుకు బాగా ఆడుతున్నాడనే విషయాన్ని గ్రహించిన నాగరాజు.. అతని కోచింగ్ కోసం మరింత కష్టపడ్డాడు. కొడుకు కావాల్సిన ఇతర అవసరాలను చూసుకున్నాడు. వారిద్దరి నమ్మకాన్ని నిలబెట్టుకున్న తిలక్ వర్మ ఏజ్ క్రికెట్‌లో సత్తా చాటి హైదరాబాద్ రంజీ జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడు.తిలక్ ప్రతిభను గుర్తించిన ముంబై ఇండియన్స్ అతన్ని వేలంలో కొనుగోలు చేసింది. అప్పటి నుంచి తిలక్ వర్మ వెనుదిరిగి చూసుకోలేదు. ముంబై జట్టు కారణంగా ఆర్థిక సమస్యలు తొలిగిపోయాయి. ఐపీఎల్‌లో తిలక్ సత్తా చాటడంతో టీమిండియా పిలుపు కూడా దక్కింది. పొట్టి ఫార్మాట్‌లో తనదైన శైలిలో చెలరేగిన తిలక్.. జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. పాకిస్థాన్‌తో ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేసి చిరస్మరణీయ విజయాన్నందించాడు. ఈ ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ ఇతర ఫార్మాట్లలోకి కూడా ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. కోచ్ సలామ్ బయాష్ కారణంగా తిలక్ వర్మ ఈ రోజు సూపర్ స్టార్‌గా నిలబడ్డాడు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గేమింగ్ యాప్స్‌పై సినీప్రముఖులను విచారించనున్న ఈడీ



ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ దూకుడు ప్రదర్శిస్తోంది. కురాకో దేశంలో నమోదైన వివాదాస్పద ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ వన్ ఎక్స్‌బెట్ ప్రమోషన్లకు సంబంధించి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలు కోట్ల రూపాయల విలువైన ఆస్తులను అటాచ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నది. పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈ చర్యలు చేపట్టబోతున్నట్టు సమాచారం.ఈ కేసులో బాలీవుడ్ సెలబ్రిటీలు, మాజీ క్రికెటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు , పలువురు ప్రముఖుల పేర్లు ఈడీ రాడార్‌లో ఉన్నాయని తెలుస్తోంది. ప్రమోషన్ల ద్వారా వచ్చిన భారీ మొత్తాన్ని చాలామంది విలాసవంతమైన ఆస్తుల కొనుగోలు కోసం వాడుకున్నారని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈడీ, వాటిని క్రిమినల్ ఇన్‌కమ్‌గా పరిగణిస్తూ, ఆస్తులపై తాత్కాలికంగా అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేసే దిశగా పకడ్బందీగా పని చేస్తోంది. ఈడీ దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, ఈ సెలబ్రిటీలకు భారతదేశంతో పాటు యూఏఈ వంటి విదేశాల్లో కూడ స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ ఆస్తులపై పూర్తి నివేదిక సిద్ధం చేస్తూ, వాటిని తాత్కాలికంగా అటాచ్ చేయడానికి అవసరమైన ఆమోదం కోసం అథారిటీకి ఆర్డర్ పంపించనున్నట్టు సమాచారం. ఆమోదం లభించిన తర్వాత ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేసి, కోర్టు అనుమతి పొందిన తర్వాత ఆస్తులను శాశ్వతంగా జప్తు చేసే అవకాశముంది. ఈడీ ప్రశ్నించిన సెలబ్రిటీల జాబితాలో పలువురు ప్రముఖులు ఉన్నారు. వీరిలో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనా, రాబిన్ ఊతప్ప, శిఖర్ ధావన్, నటుడు సోను సూద్,బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా,తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి,అలాగే ఉర్వశి రౌతేలా ఉన్నారు. అయితే భారత ప్రభుత్వం ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధిస్తూ కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. కానీ, నిషేధానికి ముందు దాదాపు 22 కోట్ల మంది భారతీయులు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు కనెక్ట్ అయ్యారని అంచనా. వీరిలో సగం మంది యాక్టివ్ యూజర్లు కావడం ఆశ్చర్యకరం.ఇప్పటికే విచారణలు ప్రారంభించడంతో పాటు ఆస్తుల జప్తు ప్రక్రియ కూడా ప్రారంభమైన నేపథ్యంలో, పలువురు సెలబ్రిటీలు తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని సమాచారం.

# రాజాసాబ్ ట్రైలర్ టాక్..

## తాత మాయాజాలంలో ప్రభాస్ అల్లరి!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మొన్నటివరకు చేసిన సినిమాలు ఒక లెక్క ఇప్పుడు రాబోయే సినిమా మరొక లెక్క అనేలా తన లైనప్ ను సెట్ చేసుకుంటున్నాడు. ఇక మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజాసాబ్ హారర్ కామెడీ డ్రామాగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ట్రైలర్ పై ముందునుంచి అంచనాలు గట్టిగానే పెంచారు. ఇక రిలీజ్ అవ్వగానే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. రొమాంటిక్ కామెడీతో పాటు హారర్ టచ్ కూడా కలిపి చూపించడం ఈ ట్రైలర్ ను స్పెషల్‌గా నిలిపింది. ప్రభాస్ లుక్, స్టైల్, డైలాగ్ డెలివరీ కాస్త కొత్తగానే ఉన్నాయి. డార్లింగ్ ను కామెడీ యాంగిల్ లో చూసి చాలా కాలమైంది. ఇక ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ లాంటి హీరోయిన్స్ అందరూ స్క్రీన్ లో ఫ్రెష్ వైబ్ ఇచ్చారు. ఇక మహల్ కు సంబంధించిన రహస్యాలు దెయ్యం తాత గెటప్ లో సంజయ్ దత్ భయపెట్టనున్నట్లు తెలుస్తోంది. హారర్ కామెడీలో మంచి పట్టున్న మారుతి ఆ రూట్లో స్ట్రాంగ్ ఎంటర్టైన్మెంట్ ప్లాన్ చేసినట్లుగా అర్థమవుతుంది. ఇక ముగ్గురు భామల మధ్య రొమాంటిక్ డోస్ తో పాటు పలు మాస్ అప్పీల్స్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఎమోషనల్ గా బామ్మ సెంటిమెంటును కూడా జత చేసినట్లు అర్థమవుతుంది. సినిమాలో ప్రధానంగా గ్రాఫిక్స్ బాగా ఇన్నట్లు హైలెట్ చేశారు. పొగ నుంచి వచ్చే దెయ్యాలు, వికృత రూపం, మొసలి అలాగే పెద్ద బల్లులు ఇలా గట్టిగానే విజువల్స్ ను చూపించనున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ గ్రాఫిక్స్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. చివరలో తలకిందులుగా మహల్ లో రాజాసాబ్ గెటప్ లో ప్రభాస్ రోల్ డిఫరెంట్ గా ఉంది. ఆ క్యారెక్టర్ కూడా ఫోకస్ అయ్యేలా ఉంది. ప్రత్యేకంగా సాంగ్స్, హారర్ ఎలిమెంట్స్ మిక్స్ కావడంతో ట్రైలర్ ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీలా కనిపిస్తోంది. మొత్తానికి ది రాజాసాబ్ ట్రైలర్ ప్రభాస్ కెరీర్ లో కొత్తగా ప్రయత్నించిన ఎంటర్‌టైన్‌మెంట్ జానర్ ను చూపించింది. కామెడీ, రొమాన్స్, హారర్ అన్నీ కలిపిన ఈ సినిమా ట్రైలర్ పై ఆడియెన్స్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలి. సినిమాను 2026 జనవరి 9న రిలీజ్ చేయనున్నట్లు ట్రైలర్ తో అఫీషియల్ గా మరో క్లారిటీ ఇచ్చేశారు. ఆ టైమ్ లో కంటెంట్ కాస్త క్లిక్కయినా కలెక్షన్స్ కు తిరుగుండదు. మరి మారుతి మ్యాజిక్ ఎంతవరకు క్లిక్కవుతుందో చూడాలి.



# నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి

అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో ‘గల్ఫ్’ సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన ‘గద్దలకొండ గణేష్’ సినిమాలో ‘జర్ర జర్ర ‘ పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది. కానీ ఈ సినిమా కూడా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు యంగ్ హీరో శర్వానంద్ తో కలిసి నటిస్తుంది డింపుల్. బోగి అనే టైటిల్ తో తెరకెక్కుతున్న సినిమాలో డింపుల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ సినిమా పై డింపుల్ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో ఈ ముద్దుగుమ్మ మంచి విజయాన్ని అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరి ఈ చిన్నదానికి హిట్ అందుతుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

# క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ

తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం, మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది. ఈ క్రమంలోనే రీతూ వర్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ ను కట్టిపడేస్తున్నాయి.



# ఓజీ’ కలెక్షన్ల సునామీ.. నాలుగు రోజుల్లోనే రూ. 252 కోట్లు!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ నెల 25న విడుదలైన ఈ సినిమా, కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఓ ప్రత్యేక పోస్టర్‌తో అధికారికంగా ప్రకటించింది.ఈ చిత్రానికి తొలిరోజే అద్భుతమైన స్పందన లభించింది. విడుదలైన మొదటి రోజే ఏకంగా రూ. 154 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. ఈ భారీ ఓపెనింగ్‌తో, మొదటి రోజు అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-10 భారతీయ చిత్రాల జాబితాలో ‘ఓజీ’ చోటు దక్కించుకుంది. నాలుగు రోజుల్లోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరి పవన్ కల్యాణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది.సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో పవన్ కల్యాణ్ ‘ఓజాస్ గంభీర’ అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. ఆయన స్టైలిష్ లుక్స్, పవర్‌ఫుల్ డైలాగ్స్, తమన్ అందించిన నేపథ్య సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చాలాకాలంగా అభిమానులు ఆశిస్తున్న అసలైన యాక్షన్ సినిమా ఇదేనంటూ ప్రశంసలు కురుస్తున్నాయి.



# తండ్రి అడుగుజాడల్లో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు. “మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, “అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613